సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 150 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | బుధవారం 19-08-2026

## హైకోర్టు ఆదేశాలను సైతం
# ధిక్కరించి తప్పుడు రికార్డుల సృష్టి

### రాష్ట్రంలో లోకేష్ 'రెడ్ బుక్' రాజ్యాంగం..

- పోలీసులను పావులుగా వాడుకుంటూ అక్రమ కేసులు
- రెడ్‌బుక్ రాజ్యాంగంతో అక్రమ కేసులు
- ఒకే క్రైమ్ నంబర్‌తో రెండు ఎఫ్ఐఆర్‌లు
- ఎఫ్ఐఆర్ డిలీట్ చేసి మళ్లీ కేసు
- పోలీస్ వ్యవస్థను మేనేజ్ చేస్తున్నారా?



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు, నారా లోకేష్‌ల ఆదేశాలతో 'రెడ్ బుక్' రాజ్యాంగం నడుస్తోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మిగతా 2లో

## వైసీపీ హయాంలో ఫేక్ డేటా.. మేం వచ్చాక ప్రక్షాళన చేశాం



- మా హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరిగాయన్న లోకేశ్
- గత వైసీపీ ప్రభుత్వం ఫేక్ డేటాను చూపించిందని ఆరోపణ
- డేటా ప్రక్షాళన తర్వాత ప్రవేశాల సంఖ్య పెరిగిందని వెల్లడి
- గత రెండేళ్లలో ఏ ప్రభుత్వ పాఠశాలను మూసివేయలేదని స్పష్టీకరణ

తమ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల మిగతా 2లో

## ప్రైవేట్ భూములను
# నిషేధిత జాబితాలో ఎందుకు చేర్చారు?

### మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలి: హరీశ్ రావు

- రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని మండిపాటు
- పెద్ద తప్పు చేసి క్షమాపణల చెబితే ప్రజల బాధలు తీరవని వ్యాఖ్య
- కల్యాణలక్ష్మి పథకాన్ని సంతానలక్ష్మి పథకంగా మార్చేశారని మండిపాటు



ప్రజల ఆస్తులను ప్రభుత్వ భూములుగా నిర్ణయించి, లక్షలాది ప్లాట్లను నిషేధిత జాబితాలో చేర్చారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆరోపించారు. మల్కాజ్‌గిరిలో పర్యటించిన ఆయన.. భూముల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మిగతా 2లో

## భూ లక్ష్మి పథకం కింద పేదలకు
# ఎకరం చొప్పున ఇస్తాం



- రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలేనని విమర్శ
- రాష్ట్రంలో రేవంత్, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ సాగుతోందని ఆరోపణ
- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి లేని పేదలకు ఎకరం చొప్పున ఇస్తామని ప్రకటించారు.

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి లేని పేదలకు మిగతా 2లో

## ప్రతి ఆరు నెలలకు
# ఒక మేజర్ హాస్పిటల్

### 11 రోజుల విదేశీ పర్యటనకు సీఎం రేవంత్

- సనత్‌నగర్‌లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి టిమ్స్ ఆసుపత్రి ప్రారంభం
- ప్రతి ఆరు నెలలకు ఒక ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తామని సీఎం రేవంత్ ప్రకటన
- 2027 చివరి నాటికి 10,000 పడకలు ఏర్పాటు చేయడమే లక్ష్యం
- 32 నెలల్లో వైద్యంపై రూ.21,800 కోట్లు ఖర్చు చేశామన్న ప్రభుత్వం
- గత ప్రభుత్వం శంకుస్థాపనలకే పరిమితమైందని రేవంత్ విమర్శ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 11 రోజుల పాటు విదేశాల్లో పర్యటించనున్నారు. బుధవారం ఢిల్లీలో జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశానికి హాజరవ్వనున్న ఆయన.. అనంతరం అదే రోజు సాయంత్రం బ్రిటన్ పర్యటనకు వెళ్లనున్నారు.
- అక్కడి నుంచి అమెరికాకు పయనమవుతారు. యూకే, యూఎస్‌లో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సీఎం సమావేశమై.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరనున్నారు.
- హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో అత్యాధునిక వసతులతో నిర్మించిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆసుపత్రిని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించారు.



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 11 రోజుల పాటు విదేశాల్లో పర్యటించనున్నారు. బుధవారం ఢిల్లీలో జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశానికి హాజరవ్వనున్న ఆయన.. అనంతరం అదే రోజు సాయంత్రం బ్రిటన్ పర్యటనకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి అమెరికాకు పయనమవుతారు. యూకే, యూఎస‌లో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సీఎం సమావేశమై.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, పలువురు ఉన్నతాధికారులు కూడా సీఎంతో పాటు వెళ్తున్నారు. 11 రోజుల పర్యటన అనంతరం ఈనెల 30న వారు హైదరాబాద్‌కు చేరుకుంటారు. హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో అత్యాధునిక వసతులతో నిర్మించిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) మిగతా 2లో

## సభలో అల్లరి చేసి వెళ్లిపోవడమే వైసీపీ పని.. డీఎస్సీ అంటే టీడీపీ




- మండలి సమావేశాల్లో డీఎస్సీ అంశంపై పట్టుబట్టిన వైసీపీ సభ్యులు
- ఛైర్మన్ పోడియం చుట్టూ చేరి ఆందోళన
- ఛైర్మన్‌ను అగౌరవపరిచేలా వైసీపీ సభ్యులు ప్రవర్తిస్తున్నారన్న కేశవ్

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సమావేశాలు వరుసగా రెండో రోజు కూడా డీఎస్సీ వివాదంతో వాడీవేడిగా సాగాయి. డీఎస్సీకి వ్యతిరేకంగా వైసీపీ సభ్యులు నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో, వైసీపీ సభ్యులపై రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా సభలో అల్లరి చేసి వెళ్లిపోవడమే వైసీపీ సభ్యుల ముఖ్య ఉద్దేశంగా కనిపిస్తోందని విమర్శించారు. ఈరోజు రెండో రోజున మండలి ఛైర్మన్ మిగతా 2లో

## తెల్ల జెండా ఎగరేయండి.. ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక

- అడ్డువస్తే ఒమన్‌పై బాంబులతో దాడి చేస్తామని వ్యాఖ్యలు
- ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్, హమాస్‌తో తెరవెనుక చర్చలున్నాయని వెల్లడి
- గాజాపై ఇజ్రాయెల్ దాడులు చేయొద్దని సూచన
- ఇరాన్‌ను అణ్వస్త్ర శక్తిగా మారకుండా ఆపడమే ప్రధాన లక్ష్యమని స్పష్టీకరణ



ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 60 రోజుల కాల్పుల విరమణ గడువు ముగిసిన నేపథ్యంలో, ఇరాన్ బేషరతుగా మిగతా 2లో

## వందేమాతరం అలా పాడటం నేరమైతే.. గాంధీ, నెహ్రూపైనా కేసులు పెట్టండి

- వందేమాతరం వివాదంపై స్పందించిన ఖర్గే
- సోనియా, రాహుల్‌పై ఫిర్యాదును ప్రశ్నించిన ఖర్గే
- గాంధీ, నెహ్రూ పాడిన వందేమాతరమే పాడామని వివరణ
- అది నేరమైతే వారిపైనా కేసులు పెట్టాలని వ్యాఖ్య



కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వందేమాతరం వివాదంపై తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఫిర్యాదు చేయడాన్ని ప్రశ్నించారు. తాము పాడిన వందేమాతరం కొత్తది కాదని చెప్పారు. మిగతా 2లో

## బీజేపీకి అనుబంధ సంస్థగా మారిన ఎన్నికల సంఘం



- 2014లో కొలువుదీరిన నాటి నుంచి రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు.
- ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు.
- మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. తాము ప్రతి ఓటు హక్కు కాపాడాలని చూస్తున్నామని అన్నారు.

2014లో కొలువుదీరిన నాటి నుంచి రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై మిగతా 2లో

## ఆ మున్సిపాలిటీల విలీన ప్రక్రియ...
# స్థానిక ఎన్నికల తర్వాతే

### బీసీ రిజర్వేషన్లు, ప్రత్యక్ష ఎన్నికలకు ఆమోదం!

- మున్సిపాలిటీల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్: సీఎం చంద్రబాబు
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం
- స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు ఆమోదం
- పట్టణ స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్
- డెడికేటెడ్ కమిషన్ నివేదికపై లోతుగా చర్చించి నిర్ణయం
- సుమారు 55కు పైగా అజెండా అంశాలపై కేబినెట్‌లో సమీక్ష
- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది.
- ఈ సుదీర్ఘ భేటీలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది.



ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ సుదీర్ఘ భేటీలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ప్రధానంగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో మిగతా 2లో

## రెండో రోజు కూడా ప్రభుత్వం తోకముడిచింది



- ఏపీ శాసనమండలి సమావేశాల్లో భాగంగా రెండో రోజు కూడా ప్రభుత్వం తోకముడిచిందని మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ విమర్శించారు.
- డీఎస్సీ అక్రమాలపై విచారణకు భయపడి ప్రభుత్వం మళ్లీ పారిపోయిందని ఆక్షేపించారు.
- పెద్ద పెద్ద మాటలు మాట్లాడే పెద్దలు చర్చ కోరితే పారిపోతున్నారని ఎద్దేవా చేశారు.

విజయవాడ: ఏపీ శాసనమండలి సమావేశాల్లో భాగంగా రెండో రోజు కూడా ప్రభుత్వం తోకముడిచిందని మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ విమర్శించారు. మిగతా 2లో

## తెల్ల జెండా ఎగరేయండి.. ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక

లొంగిపోవాలని ఆయన అల్టిమేటం జారీ చేశారు. 'ఫాక్స్ న్యూస్'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ విషయంలో తాము తొందరపడటం లేదని, దీనికి ఎటువంటి కాలపరిమితి లేదని ఆయన స్పష్టం చేశారు.అమెరికా నౌకాదళ దిగ్బంధనం కారణంగా ఇరాన్ ఇప్పటికే రోజుకు వందల మిలియన్ల డాలర్లు నష్టపోతోందని ట్రంప్ పేర్కొన్నారు. ఆ దేశంపై ఈ వారంలో మరిన్ని ఆంక్షలు విధించే అవకాశం ఉందని సంకేతాలిచ్చారు. ఇరాన్ పాలకులు మంచి వ్యూహకర్తలని, కానీ ఆ దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం కుప్పకూలుతోందని వ్యాఖ్యానించారు. హర్మూజ్ జలసంధి నియంత్రణపై ఇరాన్, ఒమన్ మధ్య జరుగుతున్న చర్చలను ప్రస్తావిస్తూ.. "ఒకవేళ ఒమన్ అడ్డు వస్తే, వారిపై బాంబులతో విరుచుకుపడతాం" అని హెచ్చరించారు. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్‌తో తమకు తెరవెనుక చర్చల మార్గం (బ్యాక్ ఛానల్) ఉందని ఆయన ధ్రువీకరించారు.ఇరాన్ అణ్వాయుధ శక్తిగా మారకుండా నిరోధించడమే తమ ప్రధాన లక్ష్యమని ట్రంప్ పునరుద్ఘాటించారు. ఇప్పటివరకు వినియోగించిన ఆయుధాలు చాలా చిన్నవని, బైడెన్ హయాంలో ఉక్రెయిన్‌కు అందించిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలు తమ వద్ద సిద్ధంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.ఇదే సమయంలో, ఇజ్రాయెల్-హమాస్ వివాదంపై కూడా ట్రంప్ స్పందించారు. జారెడ్ కుష్నర్ ఈజిప్టులో హమాస్ నేత ఖలీల్ అల్-హయ్యాతో సమావేశమయ్యారని ఆయన వెల్లడించారు. హమాస్‌తో తమకు ప్రత్యామ్నాయ మార్గాల్లో చర్చలు జరుగుతున్నాయని, వారు ఆయుధాలు వీడుతున్నారని, ఈ నేపథ్యంలో గాజాపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగించాల్సిన అవసరం లేదని సూచించారు. అక్టోబర్‌లో జరగనున్న ఇజ్రాయెల్ ఎన్నికల్లో ఎవరికైనా మద్దతు ఇచ్చే అవకాశం ఉందని, అయితే ప్రస్తుతానికి ఈ వ్యవహారానికి దూరంగా ఉండటానికే మొగ్గు చూపుతానని ఆయన స్పష్టం చేశారు.

## వందేమాతరం అలా పాడటం నేరమైతే.. గాంధీ, నెహ్రూపైనా కేసులు పెట్టండి

మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ పాడినదే తామూ పాడామని స్పష్టం చేశారు. అది నేరమైతే వారిపైనా కేసులు పెట్టాలని వ్యాఖ్యానించారు.ఆగస్టు 15న కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో వందేమాతరం ఆలాపనపై వివాదం మొదలైంది. ఖర్గే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తర్వాత వందేమాతరం ఆలపించారు. అయితే పార్టీ నిర్ణయం ప్రకారం తొలి రెండు చరణాలతో ముగించాల్సిన గేయాన్ని పూర్తిగా ఆలపించారు. గాయకులు కొనసాగించడాన్ని సోనియా గాంధీ గమనించి వారిని ఆపేందుకు ప్రయత్నించినట్లు ప్రచారం జరుగుతోంది.ఈ ఘటనపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు అందింది. వందేమాతరం ఆలాపనను అడ్డుకునేందుకు ప్రయత్నించారంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదుదారు కోరారు. దీనిపై ఖర్గే స్పందిస్తూ.. గత 18 ఏళ్లుగా కాంగ్రెస్ పాడుతున్న వందేమాతరం గీతాన్నే తాజాగా కూడా ఆలపించామని చెప్పారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే గేయాన్ని ఆలపించిందని గుర్తుచేశారు.వందేమాతరం విషయంలో కాంగ్రెస్ ఎప్పుడో తీర్మానం చేసిందని ఖర్గే తెలిపారు. భవిష్యత్తులో మరో ప్రభుత్వం వస్తే, వారు ఏ నిర్ణయం తీసుకుంటే అది అందరూ పాటించాలా? అని ప్రశ్నించారు.

## భూ లక్ష్మి పథకం కింద పేదలకు ఎకరం చొప్పున ఇస్తాం

ఎకరం చొప్పున ఇస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలే కావచ్చు కానీ, పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అడవి అంటే పంచప్రాణాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చేపట్టినా ముందుగా పేదల అసైన్డ్ భూములనే లాక్కుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సోదరులు, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ, రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం దాదాపు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కుందని, ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్లుగా పేదల అసైన్డ్ భూములపై వారికే పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని సవాల్ విసిరారు.రేవంత్ రెడ్డి 'మేకవన్నె పులి' లాంటి వారని... ఆయన చెప్పేది సామాజిక న్యాయం అయితే, చేసేది ఆటవిక న్యాయమని విమర్శించారు. కేబినెట్ తో పాటు ప్రభుత్వ సలహాదారులు, ఆర్టీఐ కమిషనర్ల నియామకాల వరకు బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అగ్రవర్ణాలకు ఒక న్యాయం, పేదలకు మరొక న్యాయం నడుస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి లేని పేదలకు ఎకరం చొప్పున ఇస్తామని కవిత సంచలన ప్రకటన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం లావాదేవీలే కావొచ్చు కానీ పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమీ, అడవి అంటే పంచప్రాణాలు అని రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు జరిగినా ముందుగా తీసుకుంటున్నవి అసైండ్ భూములేనని మండిపడ్డారు. రాష్ట్రంలో భూమి పంపిణీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇవాళ బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కవిత.. రేవంత్ రెడ్డి తమ్ముళ్లు భూ దొంగలు అని అనగనగా ఒక రాజు ఏడుగురు కొడుకులు అన్నట్లుగా రేవంత్ రెడ్డి సోదరుల బూదోపిడీ సాగుతోందని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల పాలన సాగుతోందని ఇంత మంది రాజ్యాంగేతర శక్తుల దోపిడీ ఏంటని ప్రశ్నించారు. 30 వేల అసైండ్ భూములను ఈ ప్రభుత్వం లాగేసుకుందని ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉండే మేనిఫెస్టోలో చెప్పినట్లుగా పేదల అసెండ్ భూములపై వారికి యాజమాన్య హక్కులు కల్పించాలని చాలెంజ్ చేశారు.ప్రొఫెసర్ జయంతి సందర్భంగా తెలంగాణలో సామాజిక న్యాయం సాధించాలనే సంకల్పం తీసుకోగానే గత 31 నెలల్లో ఏనాడూ సామాజిక న్యాయం పదం ఉచ్ఛరించని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్నారన్నారు. సామాజిక అన్యాయం అనబోయి సామాజిక న్యాయం అన్నారని రాష్ట్ర ప్రజలు రేవంత్ రెడ్డి మాటలను నమ్మవద్దన్నారు. రేవంత్ రెడ్డి కేబినెట్ లోనే సామాజిక న్యాయం లేదని, పదవులు ఇచ్చే అవకాశం ఉండి కూడా ఎస్సీ ఎస్టీ, బీసీలు ఎందుకు న్యాయం చేయడం లేదన్నారు. రేవంత్ రెడ్డి మేకవన్నెపులిలాంటి వాడని విమర్శించారు.ప్రభుత్వ సలహాదారుల నియామకాల్లో బడుగు బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. సలహాదారులుగా ఒకే రోజు శివధర్ రెడ్డి, వీహెచ్ ను నియమిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఇందులో బీసీ బిడ్డ వీహెచ్ జీతం శివధర్ రెడ్డి కంటే ఎందుకు తక్కువ ఉందని ప్రశ్నించారు. ఆర్టీఐ కమిషనర్లో ఒక్క బీసీ లేదన్నారు. ఆర్టీఐ కమిషనర్ భార్యకు సినిమాలతో సంబంధం లేదని ఆమెను చిత్రపురి కాలనీ మెంబర్?గా నియమించారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి చెప్పేంది సామాజిక న్యాయం చేసేది ఆటవిక న్యాయం అని ఆరోపించారు. లంబాడా ప్రాతినిథ్యం లేని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఏకైక కేబినెట్ రేవంత్ రెడ్డిదేనన్నారు. కాంగ్రెస్ పార్టీలో అగ్రవర్ణాలకు ఒక న్యాయం పేదలకు మరో న్యాయం కొనసాగుతోందన్నారు.

## సభలో అల్లరి చేసి వెళ్లిపోవడమే వైసీపీ పని.. డీఎస్సీ అంటే టీడీపీ

మోషేన్ రాజు అధ్యక్షతన కార్యకలాపాలు ప్రారంభం కాగానే, డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయంటూ వైసీపీ సభ్యులు వాయిదా తీర్మానం ఇచ్చారు. ఛైర్మన్ ఆ తీర్మానాన్ని తిరస్కరించి ప్రశ్నోత్తరాలను ప్రారంభించడంతో, వైసీపీ సభ్యులు ఛైర్మన్ పోడియం చుట్టూ చేరి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు.

## బీజేపీకి అనుబంధ సంస్థగా మారిన ఎన్నికల సంఘం

తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు. మంగళవారం హైదరా బాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. తాము ప్రతి ఓటు హక్కు కాపాడాలని చూస్తున్నామని అన్నారు. ఎన్నికల సంఘం గైడ్‌లైన్స్‌తో చాలా నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈసీ ఉదాసీనంగా చూడటం కరెక్ట్ కాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ 3.38 కోట్ల ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. ఎఎస్‌బీడీల పేరుతో 22 శాతం ఓట్లు తొలగించారని చెప్పారు. ఓట్ల తొలగింపునకు ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని అన్నారు. పేద ప్రజల ఓట్లు తొలగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలను 35 వేల మందిని నియమించిందని తెలిపారు. కానీ ఈసీ మాత్రం13,100 మందిని ఇచ్చినట్లు చూపిస్తుందని చెప్పారు. సామాన్యుడి ఓటు తొలగించే ప్రయత్నం చేస్తున్నారంటూ ఈ సందర్భంగా ఈసీపై నిప్పులు చెరిగారు. 2002లో ఓటు వేసి ఉండాలని కండిషన్‌తో చాలా మంది ఎనుమరేషన్ పామ్స్ ఇవ్వలేక పోయారని చెప్పుకొచ్చారు.దీంతో వారిని కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని వివరించారు. అన్ మ్యాపుడ్ ఓట్లు 32,37000 ఉన్నాయని అన్నారు. అలాగే 60,50,000 ఓట్లు సందేహంగా ఉన్నాయని చూపిస్తున్నారని పేర్కొన్నారు. దాంతో 92 లక్షల ఓట్లు ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదనతో అన్నారు. 1.60 కోట్ల ఓట్లు ఎందుకు క్వచ్చన్ మార్క్ పెట్టారో చెప్పాలంటూ ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. దేశంలో ఓటు హక్కును తొలగించే అధికారం మీకు ఎవరు ఇచ్చారంటూ ఈసీని ఆయన సూటిగా ప్రశ్నించారు.ప్రతి పౌరుడి ఓటు కాపాడాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తోందని అన్నారు. తెలంగాణలో ఎస్ఐఆర్‌కు ఇంకా సమయం ఇవ్వాలని ఈసీని డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ ఓటు హక్కు కల్పించాలని ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు.

## రెండో రోజు కూడా ప్రభుత్వం తోకముడిచింది

డీఎస్సీ అక్రమాలపై విచారణకు భయపడి ప్రభుత్వం మళ్లీ పారిపోయిందని ఆక్షేపించారు. మంగళవారం, ఆగస్టు 18వ తేదీస్త్ర శాసనమండలి సమావేశాలు వాయిదా పడ్డ అనంతరం మీడియా పాయింట్ వద్ద బొత్స మాట్లాడారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడే పెద్దలు చర్చ కోరితే పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. డీఎస్సీలో అక్రమాలకు ఆధారాలున్నా స్పందించడం లేదని బొత్స మండిపడ్డారు. అసలు మెరిట్ లిస్ట్ ఎందుకు పెట్టలేదని అడిడితే సమాధానం లేదన్నారు. 'ప్రజల సమస్యలే తమకు ముఖ్యమని కబుర్లు చెబుతున్నారు. రెండులరోజులు పొడిగించైనా చర్చిద్దామంటే మాట్లాడటం లేదు. డీఎస్సీలో అక్రమాల పై విచారణకు భయపడపతున్నారంటేనే అనుమానాలు బలపడుతున్నాయి. డీఎస్సీలో 3% కోటా ఇచ్చారు. జీవోలు మార్చి స్పోర్ట్స్ కోటాలో నియామకాలు జరిపారు. ఆ తర్వాత జీవోలు రద్దు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన జీవోలకు ప్రాధాన్యం లేకుండా చేశారు. మా ప్రశ్నలు కరెక్ట కాదంటే చర్చకు రండి. చర్చ కోసం అడుగుతూనే ఉన్నాం. చర్చ పెట్టండి అర్ధరాత్రైనా మేం సభలోనే ఉంటాం. డీఎస్సీ పై చర్చ జరగాలి. మా ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. డీఎస్సీ అక్రమాల పై సీబీఐ విచారణ జరిపించాలి. లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలి. వ్యవసాయ మంత్రి లేకుండానే వ్యవసాయం పై సభలో చర్చిస్తారట. మా డిమాండ్ సమంజసమో కాదో ప్రజలే చెప్పాలి.

# ప్రతి ఆరు నెలలకు ఒక మేజర్ హాస్పిటల్

ఆసుపత్రిని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రతి ఆరు నెలలకోసారి ఒక ప్రధాన ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఈ సందర్భంగా సీఎం కీలక ప్రకటన చేశారు.ఉస్మానియా జనరల్ ఆసుపత్రి పునర్నిర్మాణంతో పాటు ఎల్బీ నగర్, అల్వాల్ టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 2027 డిసెంబర్ నాటికి ఈ ఆసుపత్రులన్నింటినీ పూర్తి చేసి, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వైద్యశాలల్లో అదనంగా 10 వేల పడకలను అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం టిమ్స్ ఆసుపత్రులకు కేవలం శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకుందని, తమ ప్రభుత్వం వాటిని పూర్తి చేసి ఆచరణలో చూపిస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన 32 నెలల పాలనలో ప్రజారోగ్యంపై రూ. 21,800 కోట్లు ఖర్చు చేసిందని, ఇందులో ఆరోగ్యశ్రీ కింద రూ. 2,700 కోట్లు, సీఎం సహాయ నిధి నుంచి రూ. 2,500 కోట్లు వెచ్చించామని తెలిపారు. వైద్యం, విద్యపై పెట్టే ఖర్చును తాము భవిష్యత్తు కోసం చేసే పెట్టుబడిగా భావిస్తామని ఆయన పేర్కొన్నారు.అదనపు పని గంటలు కేటాయించే సూపర్ స్పెషాలిటీ వైద్యులకు, సిబ్బందికి తగిన ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. నర్సింగ్ విద్యార్థులకు విదేశీ భాషల్లో శిక్షణనిచ్చి, అంతర్జాతీయ స్థాయిలో వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనరసింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఇదే వేదికపై నుంచి 'టీజీ సేఫ్', 'ఆరోగ్య దీపిక' పాలిక్లినిక్‌లను సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. వెయ్యి రోబోటిక్ సర్జరీలు పూర్తి చేసిన నిమ్స్ వైద్య బృందాన్ని, ఆసుపత్రి నిర్మాణ సంస్థ మేఘా ఇంజనీరింగ్ ప్రతినిధులను ఈ సందర్భంగా సన్మానించారు. వచ్చే ఏడాది డిసెంబరు 9వ తేదీలోగా రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆస్పత్రులన్నీ పూర్తిచేసి ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఉస్మానియా ఆస్పత్రితోపాటు అల్వాల్, ఎల్బీనగర్, వరంగల్ ఆస్పత్రులను ప్రతీ ఆరు నెలలకు ఒకటి చొప్పున ప్రారంభిస్తామన్నారు. సోమవారం ఆయన సనత్ నగర్‌లో నిర్మించిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి టిమ్స్ ఆస్పత్రిని ప్రారంభించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలిసి ఆస్పత్రి అంతా తిరుగుతూ వారితో ఒక్కో బ్లాక్ ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా ఆయన సురక్షితమైన ఆహారం, నాణ్యమైన మందులే లక్ష్యంగా పనిచేసే 'టీజీ సేఫ్' అనే వ్యవస్థను, క్యూర్ పరిధిలో 145 అర్బన్ పీహెచ్‌సీలను ఆరోగ్య దీపిక పాలీ క్లీనిక్‌లుగా బలోపేతం చేస్తూ సేవలను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్ టీమ్స్‌లు, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రులు తామే కట్టినట్లుగా బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటున్నారని ప్రస్తావించారు. మీరే కడితే రిబ్బన్ కట్ చేయనికి సమయం దొరకలేదా? అని ఎద్దేవా చేశారు. పదేళ్లు చంద్రశేఖర్‌రావు ముఖ్యమంత్రిగా, హరీశ్ ఆరోగ్య మంత్రిగా ఉన్నారు కదా? మీరు ఎందుకు వాటిని ప్రారంభించలేక పోయారు? అని ప్రశ్నించారు. ఉస్మానియా ఆస్పత్రి నిర్వీర్యం చేసి కూల్చాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నిస్తే గోషామహల్‌లో 30 ఎకరాలలో రూ.2,700 కోట్లతో 2 వేల పడకల మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ని తాము నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. సనత్ నగర్, అల్వాల్, ఎల్బీనగర్ టీమ్స్‌లకు, వరంగల్ ఆసుపత్రికి బీఆర్ఎస్ వాళ్లు టెంకాయలు కొట్టి నిధులు, నిర్మాణం మరిచి పోయారంటూ ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. కేటీఆర్ పగటి వేషగాడిలాగా టిమ్స్‌కు వచ్చి తాము కష్టపడి కడితే రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నాడని ఆరోపణలు చేశారని ప్రస్తావించారు.బీఆర్ఎస్ వాళ్లు జీఓలిచ్చి టెంకాయలు మాత్రమే కొట్టి ఫామ్‌హచి?సలు కట్టుకున్నారని ఎద్దేవా చేశారు. జన్వాడలో వంద ఎకరాల్లో వైట్ హౌస్ లాంటి ఫార్మ్‌హౌస్ కట్టుకున్నావ్ ఒక్క రోజైనా ఆలస్యమైందా.? మీ చెల్లెలు శంకరపల్లిలో, మీ బావ మోయినాబాద్‌లో ఫార్మ్‌హచి?సలు కట్టుకున్నారు ఎప్పుడైనా ఆగాయా? అని ప్రశ్నించారు.

## ఆ మున్సిపాలిటీల విలీన ప్రక్రియ... స్థానిక ఎన్నికల తర్వాతే

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనకు, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలన్న నిర్ణయానికి మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ప్రకారం పంచాయతీరాజ్ సంస్థల్లో 34.50 శాతం, ఇతర స్థానిక సంస్థల్లో 33.50 శాతం రిజర్వేషన్లు బీసీలకు వర్తింపజేయాలని కేబినెట్ తీర్మానించింది. అయితే, బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ నివేదికపై సమావేశంలో లోతుగా చర్చ జరిగింది. కమిషన్ సిఫార్సులతో 34 శాతం రిజర్వేషన్ల లక్ష్యం నెరవేరడం కష్టమని భావించిన మంత్రివర్గం, ప్రత్యామ్నాయ మార్గాలపై సమీక్షించి తుది నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు త్వరలో జారీ కానున్నాయి. మరో కీలక నిర్ణయంగా, పట్టణ స్థానిక సంస్థలైన మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అధిపతులను ప్రజలే నేరుగా ఎన్నుకునే విధానానికి కేబినెట్ అధికారికంగా ఆమోదం తెలిపింది. ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయంగా తీసుకున్న ఈ నిర్ణయానికి తాజా సమావేశంతో చట్టబద్ధత కల్పించారు.ఈ రెండు ప్రధాన అంశాలతో పాటు, దాదాపు 55కు పైగా అజెండా అంశాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించి, పలు పాలనాపరమైన, అభివృద్ధి సంబంధిత నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామని చెప్పారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించడం కేవలం ఎన్నికల హామీ కాదని, అది తమ రాజకీయ సిద్ధాంతంలో భాగమని చంద్రబాబు స్పష్టం చేశారు. హామీలు ఇవ్వడంతోనే ఆగిపోకుండా వాటిని అమలు చేసి చూపిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.గత ప్రభుత్వం బిసిలకు రిజర్వేషన్ల విషయంలో చేసిన అన్యాయన్ని సరిచేయడానికి ప్రత్యేక క్యాబినెట్ పెట్టి నిర్ణయం తీసుకున్నట్లు సీఎం చెప్పారు. 2024 ఎన్నికల్లో ఈ స్థాయి గెలుపుకు కారణం బిసిల వల్లేనని చెప్పుకొచ్చారు. 94శాతం స్ట్రయిక్ రేట్ 57శాతం ఓట్లు వచ్చాయంటే అది బిసిల వల్ల, నాయకత్వంపై ఉన్న నమ్మకం వల్ల మాత్రమేనని పేర్కొన్నారు. బిసిలకు న్యాయం చేయాలని తాను, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ నేతలు ఎన్నికలకు ముందే నిర్ణయం తీసుకున్నామన్నారు. ద్రవ్యోల్బణం పెరుగుతున్నందున ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర మంత్రివర్గం అంజెడా అంశాలు ముగిశాక వివిధ పరిణామాలపై సీఎం చర్చించారు. సోషల్ మీడియాలో వస్తున్న నెగిటివ్ కామెంట్లపై ధీటుగా స్పందించాలని మంత్రులకు సూచించారు. అక్టోబర్‌లోగా స్థానిక ఎన్నికలు జరగకుంటే రూ.12150 కోట్లు అర్బన్ లోకల్ బాడీ నిధులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.న్యాయ పరిధిలో 23 మున్సిపాలిటీల విలీన ప్రక్రియను తర్వాత చూసుకుందామని.. ముందైతే అన్నింటిలోనూ ఎన్నికలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. మద్యం బ్రాండ్‌లు పిచ్చి పిచ్చి పేర్లతో రాకుండా కమిటీ జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అక్రమార్కులు కంటైనర్లలో ఇసుక తరలింపునకు యత్నిస్తుంటే కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.బీసీలకు తెలుగుదేశం పార్టీతో అవినాభావ సంబంధం ఉందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు తమ రాజకీయ సిద్ధాంతమని, ఎన్నికల హామీ కాదని ఆయన స్పష్టం చేశారు. బీసీలకు గ్రామీణ ప్రాంతాల్లో 32, పట్టణ ప్రాంతాల్లో 33.1 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు ఏపీకేబినెట్ పచ్చ జెండా ఊపిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు అసెంబ్లీలో స్పందించారు. బీసీలకు నిర్ణయాధికారంలో ఇప్పటికే అవకాశం కల్పించామని తెలిపారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రక నిర్ణయమని చెప్పారు. బీసీ నాయకులను రాజకీయపరంగా చాలా బలంగా తయారు చేశామని చెప్పారు. బీసీలకు పదవులు ఇవ్వడమే కాకుండా నాయకత్వాన్ని కూడా అందించామన్నారు. బీసీలకు ఎన్టీ రామారావు 20 శాతం రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. బీసీలకు 20 శాతం 34 శాతం వరకూ రిజర్వేషన్లు కల్పించబోతున్న ఘనత కూడా తెలుగుదేశం పార్టీదేనన్నారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని 2019లో జగన్ ప్రభుత్వం డ్రామాలాడిందని ఎద్దేవా చేశారు. హైకోర్టు తిరస్కరిస్తే కనీసం సుప్రీంకోర్టులో కూడా పిటిషన్ వేయలేదని మండిపడ్డారు. జగన్ హయాంలో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని చంద్రబాబు ఆరోపించారు. బీసీ నాయకులను ఎంపీటీసీల నుంచి ఎంపీల వరకూ చేసిన ఘనత టీడీపీదేనన్నారు. ఎంపీటీసీ నాగరాజును కర్నూలు ఎంపీగా చేసిన ఘటన ఎన్డీయేదేనని సీఎం చంద్రబాబు తెలిపారు. విద్య రంగాన్ని తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించింది. రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా నాడు ఎన్టీఆర్ సంస్కరణలు తెచ్చారు. మహిళలకు ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకు మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేసింది మొదట ఎన్టీఆరే. నేను సీఎం అయిన తొలినాళ్లలోనే ఉమ్మడి రాష్ట్రంలో పాఠశాల లేకపోవటంపై తక్షణ చర్యలు తీసుకున్నాం. ప్రతీ కిలోమీటరుకు ఓ ప్రాథమిక పాఠశాల, ప్రతీ మండలానికి ఓ జూనియర్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ, జిల్లాకు మెడికల్ కాలేజిని ఏర్పాటు చేశాం. విద్యా ప్రమాణాలు పెంచితేనే అభివృద్ధి సాధ్యం అవుతుంది. ఉపాధ్యాయుల నియామకాలు చేయని 2019-24 మధ్య ఉన్న పాలకులు విద్యారంగంపై దబ్బాలు కొట్టుకున్నారు. ఇప్పటి వరకూ 14 డీఎస్సీలు జరిగితే, టీడీపీ, ఎన్డీయే హయాంలో 11 డీఎస్సీల ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాం.

## హైకోర్టు ఆదేశాలను సైతం ధిక్కరించి తప్పుడు రికార్డుల సృష్టి

తిరుపతిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు సంవత్సరాల మూడు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై కక్షపూరితంగా తప్పుడు కేసులు బనాయిస్తూ జైళ్లకు పంపుతున్నారని మండిపడ్డారు. తన కుటుంబానికి సంబంధించిన భూముల విషయంలో హైకోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయకుండా, పోలీసులను పావులుగా వాడుకుంటూ తప్పుడు ఎఫ్ఐఆర్‌లు సృష్టించి ప్రభుత్వం ఎంతటి దుర్మార్గానికి ఒడిగట్టిందో ఆధారాలతో సహా కూటమి ప్రభుత్వ తీరును ఆయన మీడియా ముందు ఎండగట్టారు.చంద్రబాబు ప్రభుత్వం గత రెండేళ్లుగా నన్ను నిరంతరం వెంటాడుతూ, వేటాడుతూ అక్రమ కేసులు బనాయిస్తోంది. నా కుటుంబానికి చెందిన భూముల విషయంలో సాక్షాత్తు జిల్లా కలెక్టర్ చేత ఎస్పీకి లేఖ రాయించారు. 22-07-2026న కలెక్టర్ రాసిన ఆ లేఖలో నన్ను 'గుండా' అని సంబోధిస్తూ 'కరుణాకర్ రెడ్డి అండ్ గూన్స్' అనే పదజాలం వాడటం అత్యంత దుర్మార్గం. దాని ఆధారంగా 11-08-2026న ఎస్పీ గారు తిరుచానూరు పోలీస్ స్టేషన్‌కు ఒక మెమో జారీ చేశారు.ఎస్పీ మెమో ఆధారంగా ఆగస్టు 12న కలెక్టరే కంప్లైనెంట్‌గా నాపై క్రైమ్ నంబర్ 253/2026 కింద కేసు నమోదు చేసి వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. దీనిపై మేము హైకోర్టును ఆశ్రయించగా, కలెక్టర్ ఉపయోగించిన భాషపై న్యాయమూర్తి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నాపై తదుపరి చర్యలు ఏవీ తీసుకోకూడదని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.హైకోర్టు ఆదేశాలతో కంగుతిన్న ప్రభుత్వం వెంటనే రంగంలోకి లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని దించింది. ఆగస్టు 12న నమోదైన ఎఫ్ఐఆర్‌ను ఆగస్టు 13 సాయంత్రానికల్లా ఆన్‌లైన్ నుంచి పూర్తిగా డిలీట్ చేసేశారు. విజయవాడలో సాయికృష్ణను మాయం చేసినట్లే, పోలీసు రికార్డుల్లో ఉన్న ఎఫ్ఐఆర్‌ను సైతం మాయం చేసేశారు. తప్పు జరిగిందని ఈనాడు లాంటి పత్రికల్లో రాయించుకుని, ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి మరో కొత్త డ్రామాకు తెరలేపారు.తమ తప్పును సరిదిద్దుకునే క్రమంలో తిరుచానూరు సీఐని బెదిరించి, లొంగదీసుకుని చార్జ్ మెమో ఇచ్చారు. అనంతరం తనపల్లి గ్రామంలో సర్వే నంబర్ 478 భూమికి సంబంధించి చెరుకూరి వెంకట ప్రసాద్ అనే ప్రైవేట్ వ్యక్తిని తీసుకొచ్చి, అతనితో నాపై బలవంతంగా ఫిర్యాదు చేయించారు. విచిత్రం ఏమిటంటే.. కలెక్టర్ ఇచ్చిన పాత కేసు క్రైమ్ నంబర్ (253/2026) పైనే సెక్షన్లు మార్చి ఈ కొత్త కేసును కూడా రిజిస్టర్ చేశారు.కలెక్టర్ ఇచ్చిన కంప్లైంట్ ఆగస్టు 12 సాయంత్రం 5 గంటలకు రిజిస్టర్ అయితే, ప్రైవేట్ వ్యక్తి వెంకట ప్రసాద్ ఇచ్చిన కంప్లైంట్ కూడా సరిగ్గా ఆగస్టు 12 సాయంత్రం 5 గంటలకే నమోదైనట్లు రికార్డులు సృష్టించారు. ఒకే క్రైమ్ నంబర్‌తో, ఒకే సమయంలో రెండు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు ఎలా నమోదవుతాయి? ఆగస్టు 12 సాయంత్రం 5 గంటలకు వెంకట ప్రసాద్ తిరుచానూరు పోలీస్ స్టేషన్‌కు వచ్చినట్లు పీఎస్ సీసీ టీవీ ఫుటేజ్ చూపించగలరా ? అని లోకేష్‌కు, పోలీసులకు సవాల్ విసురుతున్నాను. అతన్ని వేరే రోజు పిలిపించి, 12వ తేదీగా బ్యాక్ డేట్ వేసి తప్పుడు రికార్డులు రాశారు.చట్ట ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదైన 24 గంటల్లోగా మేజిస్ట్రేట్‌కు చేర్చాలి.

## ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో ఎందుకు చేర్చారు?

తీవ్ర విమర్శలు చేశారు.ప్రైవేట్ భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంపై హరీశ్‌రావు మాట్లాడుతూ.. సంబంధిత భూ యజమానుల నుంచి ఎలాంటి దరఖాస్తులు లేకుండానే ప్రైవేట్ భూములను 22ఏలో ఎందుకు చేర్చారని ప్రశ్నించారు. ఇప్పటికే అర్బన్ ల్యాండ్ సీలింగ్ (ఖుజ)లో పరిష్కారమైన భూములను సైతం నిషేధిత జాబితాలో చేర్చడం వెనుక కారణమేంటని ఆయన నిలదీశారు.ప్రభుత్వ నిర్ణయాల కారణంగా భూముల యజమానులు తమ ఆస్తులను విక్రయించుకోలేక, రిజిస్ట్రేషన్లు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే, ప్రజల ఆస్తులపై ప్రభుత్వ తప్పిదాల ప్రభావం పడితే అందుకు బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు.దీంతో ప్రభుత్వ తప్పిదానికి ప్రజలను ఎందుకు శిక్షిస్తున్నారని వారు నిలదీశారు. అయితే, భూముల రికార్డులను పరిశీలించి, అర్హత ఉన్న ప్రైవేట్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.సమస్యలను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త చిక్కులు సృష్టిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు నరకం చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 22ఏ నిషేధిత భూముల జాబితాను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.22ఏ నిషేధిత భూముల వ్యవహారంలో జరిగిన పెద్ద తప్పిదానికి నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించకపోతే... ముఖ్యమంత్రి, మంత్రులు కలిసే ఈ భూదందా చేశారనే అనుమానాలు ప్రజల్లో మరింత బలపడతాయని వ్యాఖ్యానించారు. పెద్ద తప్పు చేసి ఇప్పుడు క్షమాపణలు చెబితే ప్రజల బాధలు తీరవని, అసలు ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చమని ఆదేశించింది ఎవరో సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పులను అధికారుల మీదికి నెట్టి తప్పించుకోవాలని చూడటం సరికాదని, వారు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ కూడా పనిచేయడం లేదని విమర్శించారు .భూములను నిషేధిత జాబితాలో పెట్టింది ప్రభుత్వమే కాబట్టి, ప్రజల నుంచి మళ్లీ దరఖాస్తులు తీసుకోకుండా వెంటనే ఆ జాబితా నుంచి తొలగించాలని హరీశ్ రావు స్పష్టం చేశారు. 2008లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం యూఎల్సీని రద్దు చేయడంతో ఆ స్థలాలు పట్టా భూములుగా మారాయని... అలాగే జీఓల ద్వారా మినహాయింపు పొందిన హెచ్ఎండీఏ, హుడా భూములను కూడా ఇప్పుడు 22ఎ లో చేర్చి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కల్యాణలక్ష్మి పథకం 'సంతానలక్ష్మి'గా మారిపోయిందని, పెళ్లి సమయానికి అందాల్సిన సాయం పిల్లలు పుట్టిన తర్వాత గానీ రావడం లేదని ఎద్దేవా చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తప్పు చేసిన కాంగ్రెస్ నేతలను చట్టపరంగా బాధ్యులను చేస్తామని హెచ్చరిస్తూ, 22ఎ భూముల అంశంపై కేసీఆర్ నాయకత్వంలో అసెంబ్లీ వేదికగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.భాగంగా రేవంత్ ప్రభుత్వంపై హరీష్ మండిపడ్డారు. 'లక్షలాది ప్రాపర్టీలు **22-A**లో పెట్టారు. రిజిస్ట్రేషన్ ఛార్జీలు తీసుకొన్న తర్వాత మీ ల్యాండ్ రిజిస్ట్రేషన్ కాదు.. ప్రొహిబిటేషన్ లో ఉంది అని చెబుతున్నారు. రేవంత్ ప్రభుత్వం గందరగోళానికి తెరలేపింది. ఎవరి భూమి ప్రొహిబిటేషన్ లో ఉందో తెలియని పరిస్థితి. సీఎం రేవంత్ ఇల్లు కూడా నిషేధిత జాబితాలో ఉంది. అందుకే తొలగించడానికి హడావుడి చేస్తున్నారు. రాష్ట్రం లో 30 పర్సంటేజ్ ప్రభుత్వం నడుస్తుంది.

## వైసీపీ హయాంలో ఫేక్ డేటా.. మేం వచ్చాక ప్రక్షాళన చేశాం

ప్రవేశాలు పెరిగాయని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ఫేక్ డేటా కారణంగా ప్రవేశాల సంఖ్య తప్పుగా నమోదైందని, తాము అధికారంలోకి వచ్చాక దాన్ని సరిచేశామని ఆయన పేర్కొన్నారు. ఈరోజు శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు గణనీయంగా తగ్గాయని విమర్శించారు. 2022-23లో 7.6%, 2023-24లో 3.03%, 2024-25లో 3.24% చొప్పున ప్రవేశాలు తగ్గాయని గణాంకాలతో సహా వివరించారు.ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నకిలీ డేటాను తొలగించామని, అవకతవకలను నివారించామని లోకేశ్ చెప్పారు. ఈ ప్రక్షాళన కారణంగా 2025-26లో ప్రవేశాలు 1.69% తగ్గినట్టు కనిపించినా, 2026-27 విద్యా సంవత్సరానికి వచ్చేసరికి 0.94% మేర ప్రవేశాలు పెరిగాయని స్పష్టం చేశారు. గత రెండేళ్లలో రాష్ట్రంలో ఒక్క ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలను కూడా మూసివేయలేదని మంత్రి సభకు తెలియజేశారు.ఏపీలోని పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అకస్మాత్తుగా ప్రహరీ గోడ కూలిపోవడంతో 10వ తరగతి చదువుతున్న అరుణ్ తేజ (15) అనే విద్యార్థి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో పాఠశాల ప్రాంగణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.స్థానికుల సమాచారం ప్రకారం.. పాఠశాలలో భోజన సమయంలో ఇద్దరు విద్యార్థులు ప్రహరీ గోడ మీద కూర్చున్నారు. అయితే ఆ గోడ ఒకవైపు వాలుగా ఉండటంతో ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో సాలూరు రెల్లివీధికి చెందిన తుపాకుల అరుణ్ తేజ స్పాట్‌లోనే మృతి చెందగా, సొండి యాకూబ్ అనే మరో బాలుడికి గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన విద్యార్థిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న విద్యార్థి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన పాఠశాలకు చేరుకున్నారు. చేతికొచ్చిన కుమారుడి మృతితో వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ గోడ కూలడానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. పాఠశాలలోనే అరుణ్ తేజ మృతదేహంతో కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.ఈ ఘటనపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. పదో తరగతి విద్యార్థి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. 'బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థి మరణం నన్ను కలచి వేసింది. గాయపడిన మరో విద్యార్థికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు ఇచ్చాను. అరుణ్ తేజ కుటుంబాన్ని ఆదుకుంటాం.

# ఓర్వకల్లు డ్రోన్ సిటీని దేశంలోనే ప్రముఖ డ్రోన్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

రూ.5 వేల కోట్ల వరకు పెట్టుబడులకు అవకాశం

5 వేల మందికి ప్రత్యక్షంగా 25 వేల మందికి పరోక్షంగా ఉపాధి

రానున్న 2--3 ఏళ్లలో అన్ని ప్లాట్ల కేటాయింపులు పూర్తి చేసి డ్రోన్ తయారీ ప్రారంభం

డ్రోన్ సిటీ అభివృద్ధికి 3నెలల కాలపరిమితితో ప్రత్యేక కమిటీ ఏర్పాటు

టెస్టింగ్, శాండ్‌బాక్స్, ఎయిర్‌స్పేస్ అనుమతుల కోసం ప్రత్యేక సదుపాయాల ఏర్పాటు

పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు









**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 18, (సీమకిరణం న్యూస్):** ఓర్వకల్లు డ్రోన్ సిటీని దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన డ్రోన్ తయారీ, పరిశోధన, పరీక్షలు, శిక్షణ, సాంకేతిక అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చర్యలు చేపడుతున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. మంగళవారం ఓర్వకల్లు డ్రోన్ సిటీలో డ్రోన్ పరిశ్రమలకు చెందిన సుమారు 150 మంది సీఈఓలు, సీఎక్స్‌ఓలు, సీఎఫ్‌ఓలు, ప్రతినిధులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశం అనంతరం కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడారు. ఈ కేంద్ర మంత్రి మాట్లాడుతూ...భవిష్యత్‌లో డ్రోన్ టెక్నాలజీ అన్ని రంగాల్లో కీలక పాత్ర పోషించనుందని, డ్రోన్ల తయారీతో పాటు వాటి వినియోగానికి సంబంధించిన సమగ్ర ఎకోసిస్టమ్‌ను ఓర్వకల్లు డ్రోన్ సిటీలో ఏర్పాటు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కేంద్ర మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు డ్రోన్ టెక్నాలజీ భవిష్యత్ అవసరాలను ముందుగానే గుర్తించి, సుమారు రెండేళ్ల క్రితమే అమరావతిలో డ్రోన్ సమ్మిట్ నిర్వహించి ఈ రంగంలోని అపార అవకాశాలను గుర్తించారని కేంద్ర మంత్రి తెలిపారు. డ్రోన్ల తయారీ, వినియోగం, పరిశోధన, సేవలు, శిక్షణ తదితర అంశాలను ఒకే వేదికపైకి తీసుకురావాలనే లక్ష్యంతో ఓర్వకల్లులో 600 ఎకరాలను డ్రోన్ సిటీ కోసం కేటాయించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కలిసి డ్రోన్ సిటీని దశలవారీగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. ఇప్పటికే మొదటి దశలో 12 ప్లాట్లలో 8 ప్లాట్లను డ్రోన్ కంపెనీలకు కేటాయించామని, సుమారు 55 ఎకరాల విస్తీర్ణంలో వివిధ కంపెనీలకు స్థలాలు కేటాయించి తయారీ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఓర్వకల్లు డ్రోన్ సిటీలో డ్రోన్ పరిశ్రమకు చెందిన సుమారు 150 కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, డ్రోన్ కార్పొరేషన్ తరఫున డ్రోన్ సిటీ అభివృద్ధి, రాష్ట్ర డ్రోన్ పాలసీ, ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు, భూముల కేటాయింపు విధానం, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై కంపెనీల ప్రతినిధులకు సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చినట్లు తెలిపారు. దేశంలోని హైదరాబాద్, బెంగళూరు తదితర నగరాల్లో ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తున్న అనేక డ్రోన్ కంపెనీలు ఓర్వకల్లు డ్రోన్ సిటీని పరిశీలించిన అనంతరం తమ విస్తరణ కార్యకలాపాలను ఇక్కడే చేపట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. డ్రోన్ కంపెనీలను ఒకే ప్రాంతంలో క్లస్టర్‌గా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం సానుకూల ఫలితాలను ఇస్తోందని పేర్కొన్నారు. డ్రోన్ పరిశ్రమ ప్రతినిధుల నుంచి సమావేశంలో కీలకమైన సూచనలు, అభిప్రాయాలను స్వీకరించినట్లు మంత్రి తెలిపారు. డ్రోన్ తయారీ యూనిట్లు ఏర్పాటైన అనంతరం ఉత్పత్తి చేసిన డ్రోన్లను పరీక్షించి ధ్రువీకరించేందుకు టెస్టింగ్, శాండ్‌బాక్స్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని కంపెనీలు కోరినట్లు చెప్పారు. అదేవిధంగా డ్రోన్లను గగనతలంలో పరీక్షించే సమయంలో అవసరమైన ఎయిర్‌స్పేస్ అనుమతులు, వివిధ ఆమోదాలను వేగంగా పొందేందుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని పరిశ్రమ ప్రతినిధులు సూచించారని తెలిపారు. ఈ సూచనలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యలను వేగవంతం చేయనున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. డ్రోన్ సిటీ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై సమన్వయంతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి పునీత్ కన్సల్, ఑+జూూ, ౧ుజ×తో పాటు కేంద్ర ప్రభుత్వంలోని సంబంధిత శాఖల అధికారులను సమావేశానికి తీసుకువచ్చినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. డ్రోన్ పరిశ్రమకు అవసరమైన టెస్టింగ్, సర్టిఫికేషన్, ఎయిర్‌స్పేస్ అనుమతులు, మౌలిక సదుపాయాలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి, మూడు నెలల కాలపరిమితిలో అవసరమైన చర్యలు చేపట్టేలా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ గారు డ్రోన్ టెక్నాలజీ ప్రాధాన్యతను గుర్తించి దేశీయ తయారీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. భారత యువత, దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతోనే డ్రోన్లను పెద్ద ఎత్తున తయారు చేయాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. డ్రోన్ తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.120 కోట్ల ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (౯ూ×) పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. దేశీయ డ్రోన్ తయారీ సామర్థ్యాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని వెల్లడించారు. డ్రోన్ టెక్నాలజీని కేవలం ఒక పరిశ్రమగా కాకుండా ప్రజల దైనందిన జీవితానికి ఉపయోగపడే సాంకేతికతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి తెలిపారు. వ్యవసాయ రంగంలో పంటల పర్యవేక్షణ, పురుగుమందుల పిచికారీ వంటి కార్యక్రమాలతో పాటు పారిశుద్ధ్యం, శాంతిభద్రతల పర్యవేక్షణ, భూసర్వే, విపత్తుల నిర్వహణ, మౌలిక వసతుల పరిశీలన తదితర రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరుగుతోందన్నారు. వైద్య రంగంలో రక్త నమూనాలు, మందులు తదితరాలను వేగంగా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తరలించేందుకు డ్రోన్ టెక్నాలజీ ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశంలో ప్రతి గ్రామానికి కనీసం ఒక డ్రోన్ అవసరమయ్యే స్థాయిలో భవిష్యత్‌లో డిమాండ్ పెరిగే అవకాశం ఉందని కేంద్ర మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా సుమారు 6 లక్షలకు పైగా డ్రోన్ల అవసరం ఉండగా ప్రస్తుతం 40 వేలకుపైగా డ్రోన్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ భారీ మార్కెట్‌ను దేశీయ తయారీ ద్వారా సద్వినియోగం చేసుకోవడం, యువతకు కొత్త ఉపాధి అవకాశాలు కల్పించడం, డ్రోన్ ఆధారిత సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఓర్వకల్లు డ్రోన్ సిటీ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. డ్రోన్ తయారీ, నిర్వహణ, ఆపరేషన్, సాంకేతిక సేవలతో పాటు డ్రోన్ పైలట్ శిక్షణ కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతామని చెప్పారు. ఓర్వకల్లు డ్రోన్ సిటీలో ఇప్పటికే కంపెనీల ద్వారా సుమారు రూ.130 కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయని కేంద్ర మంత్రి తెలిపారు. రానున్న కాలంలో డ్రోన్ పరిశ్రమ ద్వారా రూ.5 వేల కోట్ల వరకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని చెప్పారు.డ్రోన్ సిటీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందితే సుమారు 5 వేల మందికి ప్రత్యక్షంగా, 25 వేల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని వెల్లడించారు. దీనివల్ల కర్నూలు ప్రాంతంలో పారిశ్రామిక కార్యకలాపాలు, సేవా రంగం, స్థానిక ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. రానున్న రెండు నుంచి మూడు సంవత్సరాల్లో డ్రోన్ సిటీలో అన్ని ప్లాట్ల కేటాయింపులు పూర్తి చేసి, డ్రోన్ తయారీ కార్యకలాపాలను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. డ్రోన్ సిటీ రెండో దశలో డ్రోన్ల టెస్టింగ్, సర్టిఫికేషన్ తదితర అవసరాలకు ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డ్రోన్ పరిశ్రమకు అవసరమైన అన్ని మౌలిక వసతులను దశలవారీగా కల్పించి ఓర్వకల్లును జాతీయ స్థాయి డ్రోన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. కర్నూలు విమానాశ్రయ అభివృద్ధిపై కూడా కేంద్ర మంత్రి పలు అంశాలను వెల్లడించారు. కర్నూలు నుంచి బెంగళూరుకు భవిష్యత్‌లో విమాన సేవలను ప్రారంభించే అంశంపై కృషి చేస్తానని తెలిపారు. కర్నూలు విమానాశ్రయంలో ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (ఫ్టీూ) లను ఏర్పాటు చేయడం ద్వారా పైలట్ శిక్షణకు అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. మెల్‌స్టార్ ఫ్టీూ ప్రారంభానికి సిద్ధంగా ఉందని, మరో ఓరియంట్ ఫ్టీూ కూడా ఏర్పాటు కానుందని తెలిపారు. ఫ్టీూల ఏర్పాటుతో పైలట్ శిక్షణతో పాటు కర్నూలు ప్రాంతంలో ఉపాధి, వాణిజ్య, సేవా రంగాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా, దేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దే లక్ష్య సాధనలో డ్రోన్ టెక్నాలజీ కీలక పాత్ర పోషించనుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు చేస్తున్న కృషికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కూడా అవసరమైన సహకారం అందిస్తుందని చెప్పారు. ఓర్వకల్లు డ్రోన్ సిటీ కేవలం డ్రోన్ తయారీ కేంద్రంగా కాకుండా తయారీ, పరిశోధన, పరీక్షలు, శిక్షణ, సర్టిఫికేషన్, సేవలు వంటి అన్ని విభాగాలతో కూడిన సమగ్ర డ్రోన్ ఎకోసిస్టమ్‌గా అభివృద్ధి చెందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# హత్య కేసులో ముగ్గురు ముద్దాయిల అరెస్ట్

నేరానికి ఉపయోగించిన రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్‌సైకిల్, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం

**కర్నూలు క్రైమ్, ఆగస్టు 18, (సీమకిరణం న్యూస్):** కర్నూలు ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించి ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేశారు. నేరానికి ఉపయోగించిన రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్‌సైకిల్‌తో పాటు మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

**అరెస్టయిన ముద్దాయిలు**

1. షేక్ ఇమ్రాన్ (38) -- గనిగల్లీ, కర్నూలు టౌన్
2. మహమ్మద్ జవాద్ (25) -- 1 టౌన్ ఏరియా, కర్నూలు టౌన్
3. ూ.వీ.఑. ఇర్ఫాజ్ (27) -- మొగల్‌పుర వీధి, కర్నూలు టౌన్



పోలీసుల వివరాల ప్రకారం.. 2026 ఆగస్టు 7వ తేదీ అర్ధరాత్రి సుమారు ఒంటిగంట సమయంలో కర్నూలు టౌన్‌లోని మాసుం బాషా దర్గా సమీపంలోని టీ స్టాల్ వద్ద షేక్ ఇంతియాజ్‌పై నిందితులు దాడి చేశారు. అతడిని చంపాలనే ఉద్దేశంతో ఛాతిపై గుద్ది, తలపై బండరాయితో విచక్షణారహితంగా మోది తీవ్ర రక్తగాయాలు కలిగించడంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తమ్ముడు షేక్ ఇలియాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు 1 టౌన్ పోలీసులు ఑తీ.చీశీ.78/2026, సెక్షన్లు 103, 49 తీ/ష 3(5) దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముద్దాయిల కోసం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఖూూ ఆదేశాల మేరకు, కర్నూలు డీఎస్పీ ఖ.ఎ. రాఘవేంద్ర ఆధ్వర్యంలో కర్నూలు 1 టౌన్ పోలీస్‌స్టేషన్ సీఐ జి. మారుతి శంకర్, కోడుమూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీ. తబ్రేజ్ మరియు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఆగస్టు 17న మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో కర్నూలు టౌన్ జొహరాపురం పక్కీ మసీదు వద్ద ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేశారు. వారిలో ఒకరి వద్ద నేరానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్, మరొకరి వద్ద ూూ40-ఓ-09803 రిజిస్ట్రేషన్ నంబర్ గల రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. అదే రోజు సాయంత్రం 6.30 గంటల సమయంలో జొహరాపురం ఇందిరమ్మ గృహాల వద్ద మరో ముద్దాయిని అరెస్ట్ చేసి, అతడి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన మరో మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం మూడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్టయిన ముగ్గురు ముద్దాయిలను కర్నూలు గౌరవనీయ జేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపరచగా, కోర్టు వారిని సెప్టెంబర్ 1, 2026 వరకు జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేసింది. కేసు దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. హత్య కేసును సత్వరం ఛేదించిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించారు.

# ఊటకొండలో మూగజీవానికి వైద్యం కరువు

రెండు రోజులుగా ప్రసవ వేదనలో గేదె

పశువుల ఆసుపత్రికి తాళం వేసి ఉందంటున్న రైతు





**ప్యాపిలి, ఆగస్టు 18 (సీమ కిరణం న్యూస్):** అత్యవసర సమయంలో పశువైద్య సేవలు అందుబాటులో లేకపోవడంతో తన గేదె ప్రసవ వేదనతో తీవ్ర ఇబ్బందులు పడుతోందని ప్యాపిలి మండలం ఊటకొండ గ్రామానికి చెందిన పాడి రైతు రెడ్డిబోయిన మద్దయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పశువుల ఆసుపత్రి వద్దకు వెళ్లినా రెండు రోజులుగా తాళం వేసి ఉందని ఆయన తెలిపారు. తన జీవనాధారం పశుపోషణేనని తెలిపిన మద్దయ్య.. తన వద్ద పాడి పశువులతో పాటు గొర్రెలు, మేకలు కూడా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం తన గేదె గత రెండు రోజులుగా ప్రసవ వేదనతో బాధపడుతోందని, అత్యవసరంగా వైద్య సహాయం అవసరమైనప్పటికీ పశు వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారిందని తెలిపారు. ఇప్పుడు ఏం చేయాలో అర్థం కావడం లేదు" అంటూ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. పాడి పశువులు రైతుల కుటుంబాలకు జీవనాధారమని, వాటికి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వైద్యం అందకపోతే పశువుతో పాటు రైతు కూడా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని మద్దయ్య పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పశు వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని తెలిపారు.

**అధికారులు స్పందించేనా?**

ఊటకొండ గ్రామంలో పశువైద్య సేవల అందుబాటుపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని రైతు కోరారు. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో పశువైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, పశువుల ఆసుపత్రి నిరంతరం పనిచేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. తన గేదెకు తక్షణ వైద్య సహాయం అందేలా అధికారులు స్పందించాలని కోరారు.

# గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన....



**నెల్లూరు, ఆత్మకూరు,ఏఎస్ పేట ఆగస్టు 18 (సీమ కిరణం న్యూస్:** ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏఎస్ పేట నందు స్థానిక ఎస్ఐ ఎస్ కె జిలాని భాషా శక్తి యాప్ టీం ఆధ్వర్యంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కలిపిస్తూ బాలికల రక్షణ పై ప్రభుత్వం వారు కల్పిస్తున్న అవకాశాలను ఉపయోగించుకుంటు నేటి సమాజంలో బాలికలు ఎలా మెలగాలో తెలియజేస్తూ సమాజంలోని దుష్టశక్తుల నుండి బాలికలకు రక్షణ కల్పించేందుకు పోలీస్ వ్యవస్థ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలియజేస్తూ వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ దొరస్వామి రెడ్డి, కరస్పాండెంట్ రమణారెడ్డి, ఉపాధ్యాయులు కే పి ప్రసాద్, ఎస్ సుమతి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి ఉత్తమ అవార్డుకి ఎంపికై ఆగస్టు 15న ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్న ఎస్ఐ షేక్ జిలాని భాషకు ఠాగూర్ స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించి అభినందించారు.

# ఎస్సీ కాలనీలో తాగునీటి అవస్థలు





**ప్యాపిలి, ఆగస్టు 18 (సీమ కిరణం న్యూస్):** ప్యాపిలి మండలంలోని ఊట కొండ గ్రామం ఎస్సీ కాలనీ ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో సరిపడా తాగునీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు దూర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తాగునీటి కోసం నానా అవస్థలు పడుతున్నారు. నీటి సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కాలనీలో తాగునీటి సరఫరాను మెరుగుపరచి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.

# జర్నలిస్టుల రైల్వే రాయితీ పునరుద్ధరణకు వినతి



**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 18,(సీమకిరణం న్యూస్):** కరోనా సమయంలో రద్దు చేసిన జర్నలిస్టుల రైల్వే రాయితీని తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే కర్నూలు జిల్లా నాయకులు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే. రామ్మోహన్ నాయుడును మంగళవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల రైల్వే రాయితీ సమస్యపై కేంద్ర మంత్రితో వారు చర్చించారు. కరోనా నేపథ్యంలో 2020 మార్చిలో రైళ్ల రాకపోకలను పునఃప్రారంభించిన సమయంలో రైల్వే శాఖ అన్ని రకాల రాయితీలను తాత్కాలికంగా రద్దు చేసిందని వివరించారు. అనంతరం రైళ్ల రాకపోకలు సాధారణ స్థితికి వచ్చిన తర్వాత పలు రాయితీలను పునరుద్ధరించినప్పటికీ, జర్నలిస్టులకు అందించే రైల్వే రాయితీ మాత్రం ఇంకా పునరుద్ధరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లి జర్నలిస్టుల రైల్వే రాయితీని తిరిగి కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని వారు కేంద్ర మంత్రిని కోరారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. జర్నలిస్టుల రైల్వే రాయితీ అంశంపై ఇప్పటికే చర్యలు ప్రారంభమయ్యాయని తెలిపారు. మరోసారి రైల్వే మంత్రితో ఈ విషయంపై చర్చిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే కర్నూలు జిల్లా అధ్యక్షుడు, ఐజేయు ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ఈ.ఎన్. రాజ్, జాతీయ సమితి సభ్యులు ఎన్వీ సుబ్బయ్య, నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండప్ప, రాష్ట్ర సమితి సభ్యుడు కృష్ణారెడ్డి, యూనియన్ నాయకులు మల్లికార్జున, మధు తదితరులు ఉన్నారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ



**కర్నూలు క్రైమ్, ఆగస్టు 18 (సీమకిరణం న్యూస్):** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఓర్వకల్లు మండలంలోని కర్నూలు డ్రోన్ సిటీలో నిర్వహించనున్న ఏపీ డ్రోన్ పరిశ్రమ సీఈఓల రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొనేందుకు మంత్రి కర్నూలు-ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో కేంద్ర మంత్రిని ఎస్పీ విక్రాంత్ పాటిల్ సాదరంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

# ప్రతిభకు ప్రభుత్వ పురస్కారం అందుకున్న యువ కెరటం ఎ.నవ్యతేజ



**నెల్లూరు ప్రతినిధి, ఆగస్టు 18, (సీమకిరణం న్యూస్):** నెల్లూరు నగరానికి చెందిన యువ కూచిపూడి నృత్య కళాకారిణి, సామాజిక సేవికురాలు ఎ.నవ్యతేజ తన ప్రతిభ, అంకిత భావంతో అరుదైన ఘనత సాధించారు. స్థానిక ఫ?వెల్ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ చదువుతున్న నవ్యతేజ విద్యతో పాటు కళా, సామాజిక రంగాల్లోనూ విశేషంగా రాణిస్తున్నారు. నెల్లూరు కవాతు మైదానంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రశంసా పత్రంతో సత్కరించింది. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా నవ్యతేజ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కూచిపూడి శాస్త్రీయ నృత్యాన్ని విస్తృతంగా ప్రదర్శిస్తూ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెబుతున్న నవ్యతేజ.. సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నారు. కళా, సామాజిక రంగాల్లో ఆమె చేస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవ వేదికపై ఘనంగా సత్కరించింది. మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు నవ్యతేజను అభినందించారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కర్నూలులో మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకి ఘన స్వాగతం



**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 18, (సీమకిరణం న్యూస్) :** ఓర్వకల్లు మండలంలో ఉన్న కర్నూలు డ్రోన్ సిటీలో నిర్వహించే ఏపి డ్రోన్ పరిశ్రమ సిఈఓ ల రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొనేందుకు కర్నూలు ఎయిర్పోర్ట్ కు చేరుకున్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, టీడీపీ నాయకులు గౌరు వెంకటరెడ్డి, తదితరులు ఘన స్వాగతం పలికారు.

# విధులకు వెళ్తుండగా లారీ ఢీకొని యువకుడు మృతి




**ప్యాపిలి, ఆగస్టు 18 (సీమ కిరణం న్యూస్):** ద్విచక్ర వాహనంపై విధులకు వెళ్తున్న యువకుడిని లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన విషాద ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు వివరాల ప్రకారం.. రాత్రి 10 గంటల సమయంలో అరుణాచల లారీ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో జలదుర్గం గ్రామానికి చెందిన మనోజ్ (21) అక్కడికక్కడే మృతి చెందాడు. మనోజ్ రాచర్ల సిమెంట్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. విధులకు ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. యువకుడి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## శాంసంగ్ ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్ బోనంజా స్మార్ట్ ఫోన్ల నుంచి టీవీల వరకూ ఆఫర్ల వర్షం ఇవీ డిటెయిల్స్




దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్ మేజర్ శాంసంగ్ ఫెస్టివల్ సీజన్ సందర్భంగా ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్ సేల్ ప్రకటించింది. ఈ ఫెస్ట్ సేల్ లో భాగంగా సెలెక్టెడ్ గెలాక్సీ సిరీస్ స్మార్ట్ ఫోన్లు, గెలాక్సీ బుక్స్, టాబ్లెట్లు, ఫోన్లూ టాబ్లెట్ల విడి భాగాలు, టీవీలపై ఆకర్షణీయమైన ఆఫర్లు అందిస్తోంది శాంసంగ్. ఈ నెల 26 నుంచి ఆఫర్లు అందుబాటులోకి వచ్చాయి. సెలెక్టెడ్ స్మార్ట్ ఫోన్లపై 53 శాతం వరకూ డిస్కౌంట్ పొందొచ్చు. శాంసంగ్ వెబ్ సైట్, శాంసంగ్ షాప్ యాప్, శాంసంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్లలో ఈ ఆఫర్లు లభిస్తాయి. రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మిషన్లు, మైక్రోవేవ్ లు, మానిటర్లపైనా విస్తృత శ్రేణి డిస్కౌంట్లు ఆఫర్ చేస్తోంది శాంసంగ్.ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంకులతోపాటు సెలెక్టెడ్ బ్యాంకుల క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులపై బ్యాంక్ క్యాష్ బ్యాక్ ఆఫర్ 40 శాతం వరకూ అంటే గరిష్టంగా రూ.15 వేల వరకూ అదనపు రాయితీ పొందొచ్చు.హెచ్డీఎఫ్సీ బ్యాంకు, ఐసీఐసీఐ బ్యాంకు, ఎస్బీఐలతోపాటు సెలెక్టెడ్ బ్యాంకు డెబిట్ లేదా క్రెడిట్ కార్డులపై స్మార్ట్ టీవీలు కొనుగోలు చేస్తే 22.5 శాతం (గరిష్టంగా రూ.25 వేలు)సెలెక్టెడ్ గెలాక్సీ జడ్ సిరీస్, గెలాక్సీ ఎస్ సిరీస్, గెలాక్సీ ఏ సిరీస్ స్మార్ట్ ఫోన్లపై 53 శాతం వరకూ డిస్కౌంట్ లభిస్తుంది. శాంసంగ్ గెలాక్సీ జడ్ ఫోల్డ్ 6 స్మార్ట్ ఫోన్ కొనుగోలు చేసిన వారికి రూ.1,249లతో డిస్కౌంట్ ధరపై శాంసంగ్ గెలాక్సీ ఎఫ్ఈ ఇయర్ బడ్స్ అందిస్తోంది.

## రూ.10 వేల లోపు ధరకే టెక్నో పాప్ 9 5జీ ఇవీ స్పెషిఫికేషన్స్




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ టెక్నో తన టెక్నో పాప్ 9 5జీ ఫోన్‌ను మంగళవారం మార్కెట్లో ఆవిష్కరించింది. ఎన్ఎఫ్సీ మద్దతుతో 48-మెగా పిక్సెల్ రేర్ కెమెరాతో వస్తున్న బడ్జెట్ ఫ్రెండ్లీ స్మార్ట్ ఫోన్ ఇది. ఒక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ఎస్వోసీ ప్రాసెసర్ కలిగి ఉంటుంది. రూ.499 టోకెన్ సొమ్ముతో ప్రీ-బుకింగ్స్ ప్రారంభం అయ్యాయి. మిగతా బ్యాలెన్స్ ఫోన్ కొనుగోలు సమయంలో చెల్లించొచ్చు. అక్టోబర్ ఏడో తేదీ నుంచి ఫస్ట్ సేల్ మొదలవుతుంది. టెక్నో పాప్ 9 5జీ ఫోన్ 4 జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.9,499, 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.9,999లకు లభిస్తాయి.అరోరా క్లౌడ్, అజూర్ స్కై, మిడ్ నైట్ షాడో కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు అన్ స్పెసిఫైడ్ ఎల్‌సీడీ స్క్రీన్ కలిగి ఉంటుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ఎస్వోసీ ప్రాసెసర్ తో పని చేస్తుంది. 48 మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్582 రేర్ కెమెరా సెన్సర్ విత్ ఎల్ఈడీ ఫ్లాష్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా, డోల్బీ ఆట్మోస్ తోపాటు డ్యుయల్ స్పీకర్లు ఉంటాయి. 18వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది.

## త్వరలో భారత్ మార్కెట్లోకి ఐక్యూ13 ఇవీ స్పెషిఫికేషన్స్



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో సబ్ బ్రాండ్ ఐక్యూ తన ప్రీమియం ఫోన్ ఐక్యూ 13 ను త్వరలో భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. 144 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.7 అంగుళాల 2కే అమోలెడ్ డిస్ ప్లే తో వస్తుందని భావిస్తున్నారు. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ ప్రాసెసర్ కలిగి ఉంటుంది. ఐక్యూ 13 ఫోన్ 6150 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. డిసెంబర్ నెలలో ఈ ఫోన్ భారత్ మార్కెట్లో ఆవిష్కరిస్తారని తెలుస్తోంది. దీని ధర సుమారు రూ.55 వేలు ఉంటుందని అంచనా వేస్తున్నారు.ఫోన్ 144 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 2కే రిజొల్యూషన్ 6.7 అంగుళాల అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుందని తెలుస్తోంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8 జెన్ 4 ఎస్వోసీ ప్రాసెసర్ తో పని చేస్తుంది. 16 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ గా వస్తుంది. ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ కలిగి ఉంటదని సమాచారం. వాటిలో 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 50-మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ సెన్సర్ కెమెరా, 50-మెగా పిక్సెల్ 2ఎక్స్ టెలిఫోటో కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి.ఐక్యూ 13 ఫోన్ సెక్యూరిటీ కోసం అల్ట్రాసోనిక్ ఇన్ డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటుందని సమాచారం. మెటల్ మిడిల్ ఫ్రేమ్, 100 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 6150 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. గతేడాది డిసెంబర్ లో ఐక్యూ తన ఐక్యూ12 ప్రో ఫోన్ తోపాటు ఐక్యూ 12 ఫోన్లను చైనా మార్కెట్లో ఆవిష్కరించింది. దాని కొనసాగింపుగా ఐక్యూ 13 ఫోన్ వస్తుందని భావిస్తున్నారు.

## లక్ష కోట్ల లాభం లక్ష్యం వచ్చే 3-5 ఏండ్లలో సాధిస్తాం ఎస్బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి



లక్ష కోట్ల రూపాయల లాభాన్ని సాధించిన తొలి భారతీయ ఆర్థిక సంస్థగా ఎదగాలన్నదే ఎస్బీఐ లక్ష్యమని, ఆ దిశగా వెళ్తున్నామని ఆ బ్యాంక్ నూతన చైర్మన్ సీఎస్ శెట్టి పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. వచ్చే 3 నుంచి 5 ఏండ్లలో దీన్ని సాధిస్తామన్న విశ్వాసాన్ని ఆయన కనబర్చారు. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఈ ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టాండలోన్ నికర లాభం రూ.61,077 కోట్లుగా ఉన్నది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23)తో పోల్చితే 21.59 శాతం ఎగిసింది.ఈ క్రమంలోనే 2028-29కల్లా లక్ష కోట్ల రూపాయల మైలురాయిని అధిగమిస్తామన్న ధీమాను వెలిబుచ్చారు. 'మాకు ఆ సామర్థ్యం ఉన్నది. తప్పకుండా దాన్ని సాధించి దేశంలో ఈ ఘనతను అందుకున్న తొలి ఆర్థిక సంస్థగా ఎస్బీఐని నిలబెడతాం' అని వచ్చే 3-5 ఏండ్లలో లక్ష కోట్ల రూపాయల లాభాన్ని సాధిస్తారా? అన్న ప్రశ్నకు శెట్టి బదులిచ్చారు. లాభాలు, మార్కెట్ క్యాపిటలైజేషన్ మొదలగునవి ఎస్బీఐకి చాలాచాలా ప్రధానమైనవని స్పష్టం చేశారు. కార్పొరేట్ రుణాల డిమాండ్‌పై మాట్లాడుతూ.. ఇప్పటికే బ్యాంక్ రుణాలు రూ.4 లక్షల కోట్లపైనే ఉంటాయని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్ధంలో ఇవి మరింత పెరుగుతాయన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

## స్విగ్గీ ఐపీవోకు గ్రీన్‌సిగ్నల్ రూ.10,414 కోట్ల నిధుల సేకరణ




ఫుడ్ అండ్ గ్రాసరీ డెలివరీ సంస్థ స్విగ్గీ ఐపీవోకు స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏప్రిల్ 30న స్విగ్గీ..సెబీకి దరఖాస్తు చేసుకోగా, ఐదు నెలల తర్వాత నియంత్రణ మండలి అనుమతినిచ్చింది.2014లో ప్రారంభమైన స్విగ్గీ ప్రస్తుతం కంపెనీ విలువ 13 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉన్నది. మార్చి 31, 2023 ఆర్థిక సంవత్సరానికిగాను సంస్థ వార్షిక టర్నోవర్ 1.09 బిలియన్ డాలర్లుగా ఉన్నది. అలాగే 4,700 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో షేర్లను విక్రయించడం ద్వారా రూ.10,414 కోట్ల నిధుల సేకరణకు ఇప్పటికే వాటాదారులు అనుమతినిచ్చారు

# తులం రూ.77,850 ఆల్‌టైమ్ హైకి బంగారం ధరలు

లక్షకు చేరువలో వెండి రేటు

ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలు

ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్ బలహీనత

సెంట్రల్ బ్యాంకుల్లో వడ్డీరేట్ల కోతల అంచనాలు

మదుపరుల్లో సురక్షిత పెట్టుబడి సాధనంగా పసిడికి ఉన్న పేరు

ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌ల్లోకి పెరిగిన నిధుల ప్రవాహం

భౌతిక మార్కెట్‌లో పుత్తడికి ఎక్కువైన ఆదరణ



బంగారం ధరలు ఆల్‌టైమ్ హైకి చేరాయి. బుధవారం మునుపెన్నడూ లేనివిధంగా 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాములు దేశ రాజధాని నగరం ఢిల్లీలో రూ.77,850 పలికింది. మంగళవా రం ముగింపుతో చూస్తే ఒక్కరోజే రూ.900 ఎగిసింది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) తులం రేటూ రూ.900 ఎగబాకి రూ.77, 500గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లలో పసిడి ధరల్లో కొనసాగుతున్న ర్యాలీనే ఇందుకు కారణమని అఖిల భారత సరఫా అసోసియేషన్ వెల్లడించింది. హైదరాబాద్‌లోనూ 24 క్యారెట్ పుత్తడి 10 గ్రాములు రూ. 660 పుంజుకొని రూ.77,020గా ఉన్నది.

### వెండి రేట్లూ పైపైకే

బంగారానికితోడు వెండి ధరలూ పరుగులు పెడుతున్నాయి. ఢిల్లీలో ఒక్కరోజే కిలో రేటు రూ.3,000 ఎగిసి రూ.93,000ను తాకింది. పారిశ్రామిక రంగం, నాణేల తయారీదారులు, సాధారణ కొనుగోలుదారుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ వ్యక్తమవుతున్నట్టు మార్కెట్ వర్గాలు చెప్తున్నాయి. ఇక హైదరాబాద్‌లోనూ కిలో వెండి ధర బుధవారం రూ.3,000 పెరిగింది. దీంతో రూ.97,000 నుంచి లక్ష రూపాయలపైనే పలుకుతున్నట్టు వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు ఫ్యూచర్ మార్కెట్‌లో కూడా గోల్డ్ బుల్ రన్ సాగుతున్నది. గతంలో ఎప్పుడూ లేనంతగా ఎంసీఎక్స్‌పై అక్టోబర్ గోల్డ్ కాంట్రాక్ట్స్ 10 గ్రాము లు రూ.76,000 పలికింది. ఇక డిసెంబర్ నెలకుగాను సిల్వర్ కాం ట్రాక్ట్స్ కిలో రూ.91,974గా ఉన్నది.

### గ్లోబల్ మార్కెట్‌లో..

గోల్డ్, సిల్వర్ రేట్లు గ్లోబల్ మార్కెట్‌లో దూసుకుపోతున్నాయి. ఔన్స్ గోల్డ్ ధర 2,681.10 డాలర్లకు చేరింది. ఒకానొక దశ లో రికార్డు స్థాయిలో 2,694.89 డాలర్లు పలకడం విశేషం. వెండి రేటు ఔన్స్ 32.15 డాలర్లుగా ఉన్నది. కాగా, బంగారం ధరలు అంతర్జాతీయ విపణిలో ఔన్స్ 3,200 డాలర్లను తా కే వీలున్నట్టు భారతీయ బులియన్, జ్యుయెల్లర్ల సంఘం (ఐబీజేఏ) కార్యదర్శి సురేంద్ర మెహెతా అంటున్నారు. ఈ అంచనాతో దేశీయ మార్కెట్‌లో పసిడి ధరల పరుగు ఇకపైనా కొనసాగుతుందని స్పష్టమవుతున్నది.

### పండుగ సీజన్ జోష్

రాబోయేది పండుగ సీజన్ కావడంతో బంగారం, వెండి ధరలు ఇంకా పెరుగుతాయన్న అంచనాలు మార్కెట్‌లో బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా దీపావళికి కొత్త రికార్డులు నమోదవడం ఖాయమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు స్టాక్ మార్కెట్లు ఆల్‌టైమ్ హైల్లో ఉండటంతో మదుపరులు తమ పెట్టుబడుల రక్షణార్థం పసిడి వైపునకు కొంతమేర ఇన్వెస్ట్‌మెంట్లు తరలిస్తున్నారని, దీంతో ఒకవేళ మార్కెట్ క్రాష్ అయితే పుత్తడి రేట్లు మరింత పెరుగవచ్చన్న అంచనాలూ ఉన్నాయి. ఇక నగల వర్తకులు నిరంతరం బంగారం కొనుగోళ్లకు దిగుతుండటం కూడా డిమాండ్‌ను పెంచి మార్కెట్‌లో ధరల్ని పెంచుతున్నాయని ట్రేడర్లు తాజా ట్రెండ్‌ను విశ్లేషిస్తున్నారు.

# 85 వేలపైన ముగిసిన సెన్సెక్స్



### 26 వేల మార్కును అధిగమించిన నిఫ్టీ

దేశీయ స్టాక్ మార్కెట్ల రికార్డుల పరంపర కొనసాగుతున్నది. రోజుకొక గరిష్ఠ స్థాయిని తాకుతున్న సూచీలు మరో మైలురాయిని అధిగమించాయి. బ్యాంకింగ్, పవర్ రంగ షేర్ల నుంచి లభించిన మద్దతుతో ప్రారంభ నష్టాలను అధిగమించి సరికొత్త జీవనకాల గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. నష్టాల్లో ప్రారంభమైన సూచీలకు మధ్యాహ్నం తర్వాత అంతర్జాతీయ మార్కెట్ల నుంచి లభించిన మద్దతుతో తిరిగి కోలుకున్నాయి.ఇంట్రాడేలో 333 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 255.83 పాయింట్లు పెరిగి 85,169.87 వద్ద ముగిసింది. 85 వేల పైన ముగియడం స్టాక్ మార్కెట్ చరిత్రలో ఇదే తొలిసారి. 30 షేర్ల ఇండెక్స్‌లో 20 షేర్లు లాభాల్లో ముగియగా, 10 షేర్లు నష్టపోయాయి. మరో సూచీ నిఫ్టీ తొలిసారిగా 26 వేల పాయింట్లను అధిగమించింది. ఇంట్రాడేలో 26,033 పాయింట్లకు చేరుకున్న సూచీ చివరకు 63.75 పాయింట్లు అందుకొని 26,004.15 వద్ద స్థిరపడింది.పవర్‌గ్రిడ్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్, మహీంద్రా, ఐటీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్, మారుతి, రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఎల్‌అండ్‌టీ, టీసీఎస్ షేర్లు నాలుగు శాతం వరకు బలపడ్డాయి.టెక్ మహీంద్రా, టాటా మోటర్స్, టైటాన్, కొటక్‌బ్యాంక్, ఎస్బీఐ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్ షేర్లు రెండు శాతం వరకు నష్టపోయాయి.రంగాలవారీగా చూస్తే యుటిలిటీ, పవర్, రియల్టీ, మెటల్, టెలికం, కమోడిటీ రంగ షేర్లు లాభపడగా.. కన్స్యూమర్ డ్యూరబుల్, ఐటీ, సర్వీసులు, టెక్, వాహన రంగ షేర్లు నష్టపోయాయి.

### రూపాయి జోరు..

రూపాయి జోరందుకున్నది. దేశీయ ఈక్విటీలు భారీగా పుంజుకోవడంతో కరెన్సీ మరింత బలోపేతం అయింది. ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 5 పైసలు ఎగబాకి 83.58కి చేరుకున్నది. 83.59 వద్ద ప్రారంభమైన డాలర్-రుపీ ఎక్స్ఛేంజ్ రేటు ఒక దశలో 12 పైసలు లాభపడింది. చివరకు 5 పైసలు అధికమై 83.58 వద్ద స్థిరపడింది. మంగళవారం 83.63 వద్ద ముగిసిన విషయం తెలిసిందే.

# జియో యూజర్లకు గుడ్‌న్యూస్ మరో కొత్త ప్లాన్ ప్రవేశపెట్టిన టెలికం దిగ్గజం

భారత టెలికం దిగ్గజం రిలయన్స్ జియోతో పాటు ఇతర ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు అయిన భారతీ ఎయిర్‌టెల్, వీ (వొడాఐడియా) జులై నెలలో రీఛార్జ్ రేట్లను గణనీయంగా పెంచాయి. ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ రీఛార్జులు రెండింటినీ దాదాపు 15 శాతం వరకు పెంచాయి. టారిఫ్ రేట్లను గణనీయంగా పెంచడంతో చాలా మంది వినియోగదారులు ప్రభుత్వరంగ టెలికం ఆపరేటర్ అయిన బీఎస్ఎన్ఎల్ వైపు మొగ్గుచూపారు.ఈ పరిణామాన్ని దృష్టిలో ఉంచుకున్న జియో తన కస్టమర్లను నిలుపుదల చేసుకునేందుకు సరికొత్త సరసమైన రీఛార్జ్ ప్లాన్లను ప్రవేశపెడుతోంది. ఈ క్రమంలో రోజుకు సగటున రూ.10కి సమాన ఖర్చుతో 98 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 2జీబీ డేటా, అపరిమిత కాలింగ్ వంటి సౌకర్యాలతో అదిరిపోయే ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ప్లాన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను మీరూ తెలుసుకోండి.

### రూ.999 రీఛార్జ్ ప్లాన్ వివరాలు ఇవే..

ఈ రీఛార్జ్ ప్లాన్ వ్యాలిడిటీ 98 రోజులుగా ఉంది. రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లతోపాటు అపరిమిత కాలింగ్ చేసుకోవచ్చు. 2 జీబీ రోజువారీ డేటా కూడా లభిస్తుంది. అంతేకాదు 5జీ ఇంటర్నెట్ యాక్సెస్ ఉన్న ప్రాంతాల్లోనివారు అపరిమిత 5జీ డేటాను వాడుకోవచ్చు. జియోటీవీ, జియోక్లౌడ్, జియో సినిమా వంటి కాంప్లిమెంటరీ సబ్‌స్క్రిప్షన్‌లను కూడా వినియోగదారులు పొందవచ్చు.

### ఎయిర్‌టెల్ నుంచి కూడా కొత్త ప్లాన్లు..




భారతీ ఎయిర్‌టెల్ కూడా ఇటీవల కొన్ని కొత్త రీఛార్జ్ ప్లాన్లను ప్రకటించింది. రూ.161, రూ.181, రూ.361 ప్లాన్లు ఈ జాబితాలో ఉన్నాయి. ఇవన్నీ అదనపు డేటా ప్యాక్‌లు. 30 రోజుల వ్యాలిడిటీతో వీటిని కంపెనీ ఆవిష్కరించింది. గతంలో ఈ ఆఫర్ల వ్యాలిడిటీ పరిమితంగా ఉండేది. ఇప్పుడు వాటిని సవరించి కొత్త ప్లాన్లను కంపెనీ విడుదల చేసింది.రూ.161 ప్లాన్‌లో రోజువారీ డేటా వినియోగంపై ఎలాంటి పరిమితి ఉండదు. 12 జీబీ డేటా లభిస్తుంది. 30 రోజుల వ్యవధిలో వాడుకోవాల్సి ఉంటుంది. అంటే ఒక్క జీబీ విలువ దాదాపు రూ.13కు సమానం. ఇక రూ.181 ప్లాన్ రోజువారీ డేటా వినియోగంపై పరిమితి లేదు. 30 రోజుల వ్యాలిడిటీ ఉండే ఈ ప్లాన్‌లో మొత్తం15%+దీ% డేటా లభిస్తుంది. సగటున ఒక్క జీబీ విలువ రూ.12కు సమానం. ఇక రూ.361 రీఛార్జ్ ప్లాన్‌లో మొత్తం 50జీబీ డేటా లభిస్తుంది. రోజువారీ పరిమితి లేకుండా 30 రోజుల వ్యాలిడిటీతో ఈ డేటాను వాడుకోవచ్చు. ఈ ప్లాన్‌లో ఒక జీబీ రూ.7కు సమానంగా ఖర్చవుతోంది.

# నిఫ్టీ 26,000 పైకి..

85,000 ఎగువన ముగిసిన సెన్సెక్స్.. కొనుగోళ్లతో ఆల్‌టైం రికార్డు గరిష్ఠాలకు సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు బుధవారం సరికొత్త శిఖరాలను అధిరోహించాయి. సెన్సెక్స్, నిఫ్టీ రోజంతా పరిమిత శ్రేణిలో లాభనష్టాల మధ్య ఊగిసలాడినప్పటికీ, ఆఖరి అర గంటలో బ్యాంకింగ్, పవర్ షేర్లలో జోరుగా కొనుగోళ్లు జరగడంతో రివ్వున ఎగిశాయి. సెన్సెక్స్ తొలిసారిగా 85,000 ఎగువ స్థాయిలో ముగియగా.. నిఫ్టీ సైతం 26,000 మార్క్‌ను అధిగమించేసింది. సెన్సెక్స్ ఒక దశలో 333.38 పాయింట్ల వృద్ధితో 85,247.42 వద్ద ఆల్‌టైం ఇంట్రాడే రికార్డును తాకి చివరికి 255.83 పాయింట్ల లాభంతో 85,169.87 వద్ద సరికొత్త జీవితకాల గరిష్ఠ ముగింపును నమోదు చేసింది. నిఫ్టీ సైతం 63.75 పాయింట్ల లాభంతో 26,004.15 వద్ద ముగిసింది. సూచీకిది సరికొత్త గరిష్ఠ ముగింపు. 26,032.80 వద్ద ఆల్‌టైం ఇంట్రాడే రికార్డును కూడా నమోదు చేసింది.క్రితం సెషన్‌లోనే సూచీలు ఈ చారిత్రక మైలురాళ్లను చేరినప్పటికీ, మదుపరుల లాభాల స్వీకరణ కారణంగా మళ్లీ వెనక్కి వచ్చాయి. సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో 19 లాభపడ్డాయి.

### వేదాంత 4వ డివిడెండ్

మైనింగ్ దిగ్గజం వేదాంత లిమిటెడ్ తన వాటాదారులకు మరోసారి డివిడెండ్ అందించనుంది. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఇప్పటికే మూడుసార్లు మధ్యంతర డివిడెండ్‌ను పంచింది. నాలుగోసారి డివిడెండ్‌పై వచ్చే నెల 8న బోర్డు సమావేశమై, ఆమోదం తెలపనుందని కంపెనీ వెల్లడించింది. వేదాంత గత మూడు విడతల్లో తన వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.35 డివిడెండ్ చొప్పున మొత్తం రూ.13,474 కోట్లు చెల్లించింది.

### ఎన్ఎసఈ కో-లొకేషన్ సేవల విస్తరణ

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎసఈ) తన ట్రేడింగ్ సభ్యులకు ముంబై ప్రధాన కార్యాలయం వద్ద ఉన్న కో-లొకేషన్ డేటా సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలను వచ్చే మూడేళ్లలో దాదాపు మూడింతల స్థాయికి పెంచాలనుకుంటోంది. ప్రస్తుతం ఈ కేంద్రంలో ట్రేడింగ్ సభ్యుల కోసం 1,400 ర్యాక్‌లను ఏర్పాటు చేసిన ఎక్స్ఛేంజీ.. మూడేళ్లలో ఈ సంఖ్యను 4,000కు పెంచనుందని సమాచారం. సెన్సెక్స్ తొలిసారిగా 85,000 ఎగువ స్థాయిలో ముగియగా.. నిఫ్టీ సైతం 26,000 మార్క్‌ను అధిగమించేసింది. సెన్సెక్స్ ఒక దశలో 333.38 పాయింట్ల వృద్ధితో 85,247.42 వద్ద ఆల్‌టైం ఇంట్రాడే రికార్డును తాకి చివరికి 255.83 పాయింట్ల లాభంతో 85,169.87 వద్ద సరికొత్త జీవితకాల గరిష్ఠ ముగింపును నమోదు చేసింది. నిఫ్టీ సైతం 63.75 పాయింట్ల లాభంతో 26,004.15 వద్ద ముగిసింది.

# చరిత్రలోనే తొలిసారి భారీగా పెరిగిన బంగారం ధరలు



మరికొద్ది రోజుల్లో శరన్నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. అలాంటి వేళ దేశవ్యాప్తంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి. గత చరిత్రలో ఎన్నుడు పెగనంతగా బంగారం ధర పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 70 వేలు మార్క్ దాటింది. ఇక 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర సైతం రూ. 77 వేలకు చేరింది.బుధవారం ఒక్క రోజే దాదాపు రూ. 700 నుంచి రూ. 1000 వరకు బంగారం ధర ఎగబాకింది. ఇక గురువారం అంటే సెప్టెంబర్ 26వ తేదీ బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.70,610గా ఉంది. ఇక 24 క్యారెట్ల బంగారం ధర రూ.77,030కు చేరుకుంది. అలాగే కిలో వెండి ధర రూ.92,700లుగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడల్లో మాత్రం కిలో వెండి ధర.. లక్ష దాటింది. దేశంలోని పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి..

**ప్రధాన నగరాల్లో బంగారం ధరలు (10 గ్రాములకు) (24 క్యారెట్) (22 క్యారెట్)**

**ఢిల్లీలో రూ. 77,180, రూ. 70,760**

**హైదరాబాద్‌లో ? 77,030, రూ. 70,610**

**విజయవాడలో రూ. 77,030, రూ. 70,610**

**ముంబైలో రూ. 77,030, రూ. 70,610**

**వడోదరలో రూ. 77,080, రూ. 70,660**

**పూణేలో రూ. 77,030, రూ. 70,610**

**కోల్‌కతాలో రూ. 77,030, రూ. 70,610**

**చెన్నైలో రూ. 77,030, రూ. 70,610**

**కేరళలో రూ. 77,030, రూ. 70,610**

**బెంగళూరులో రూ.77,030, రూ. 70,610**

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com